## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, ఫిబ్రవరి 24, 2026 పేజీలు:8


# చర్చకు సిద్ధం

## రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23 కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ పై జరిగిన సంఘటన గురించి చర్చించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములపై చౌరస్తా, ఇక్కడికైనా చర్చకు సిద్ధమని తెలియజేశారు. నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజలకు ప్రజల కష్ట సుఖాలలో పాల్గొంటున్న ఎమ్మెల్యే రమణారెడ్డిని ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదు అని హెచ్చరించారు.

-మిగతా 2లో..

# విశ్వవిద్యాలయంలో సేవాలాల్ మహారాజ్ జయంతి

## -యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
## - ఐపీఎస్ శ్రీ రామ్ రెడ్డి భూక్య




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 23 (ప్రజా జ్యోతి)** డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయంలో బంజారా సమాజ ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, బంజారా ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఐపీఎస్ అధికారి శ్రీ రామ్ రెడ్డి భూక్య మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి చైతన్యం

-మిగతా 2లో..

## తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో నిజామాబాద్

# పోలీసులకు కీర్తి

## 4 గోల్డ్, 7 సిల్వర్, 9 బ్రోంజ్ మెడల్స్ సాధన




2 లో

## పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి

# చేసుకుందాం

**-బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్**

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, ఎంపీ**



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23

సోమవారం కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మధుమోహన్ , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , ఎంపీ సురేష్ శెట్కార్ సమక్షంలో చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి చే

-మిగతా 2లో..

# విశ్వవిద్యాలయంలో సేవాలాల్ మహారాజ్ జయంతి





నింపిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో డ్రగ్స్‌పై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపిన అడుగుజాడల్లో నడవాలని, ఆయన స్ఫూర్తిని జీవితంలో ఆచరించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం. యాదగిరి సేవాలాల్ మహిమను ప్రపంచానికి చాటి చెప్పాలని, ఆయన ఆలోచనలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాంబాబు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆదర్శమూర్తిగా నిలిచారని, ఆయన మార్గంలో నడవడం ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.పద్మశ్రీ సోమ్లాల్ నాయక్ బంజారా సమాజానికి భగవద్గీత సారాన్ని చేరవేయాలనే ఉద్దేశంతో తెలుగు భాషలో బంజారా పలుకుబడిలో రచనలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. “ఏక్ జాత్... ఏక్ వాత్... ఏక్ సాత్...” అనే నినాదంతో సమాజ ఐక్యతకు పిలుపునిచ్చారు.బంజారా ప్రవచనకర్త, గాయకుడు డా. ఎస్పీ నాయక్ సేవాలాల్ మహారాజ్‌పై భక్తిగీతాలు ఆలపించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బంజారా జాతి చైతన్యానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.శివరాం మహారాజ్ ఆధ్వర్యంలో భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ/ఎస్టీ సెల్ డైరెక్టర్ డా. జి. వాణి, బంజారా ఉద్యోగులు డా. కిరణ్ రాథోడ్, డా. శాంతాబాయి, డా. నాగరాజు నాయక్, మహావీర్ నాయక్, ప్రవీణ్ నాయక్, డా. భీకోజి నాయక్, డా. రవీందర్ నాయక్, బబ్లు నాయక్, జాదవ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఏబీవీపీ అధ్యక్షుడు జాదవ్ పృథ్విరాజ్, యువ కవి జటావత్ రాజు నాయక్, శివ నాయక్, రాము రాథోడ్, సంజయ్ నాయక్, కృష్ణ నాయక్, శివరాం నాయక్, జీలు నాయక్, నరేందర్ నాయక్, దేవేందర్ నాయక్ సహా బంజారా విద్యార్థులు పాల్గొని సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు





## రుద్రూర్‌లో కమిషనర్ పి. సాయి చైతన్య హెచ్చరిక

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 23 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ స్పష్టం చేశారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో ఎవరైనా అల్లర్లు, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ నేడు రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కాలనీలో పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేసినా ఉపేక్షించవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు పోలీసులపై విశ్వాసంతో ముందుకు రావాలని, శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని పిలుపునిచ్చారు.

ఈ పర్యటనలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రుద్రూర్ సీఐ కృష్ణ, ఎస్సై సాయన్న తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

# కుప్కాల్ గ్రామంలో సీసీ రోడ్డుపై అక్రమ బోరు... గ్రామస్తుల్లో ఆగ్రహం

**బాల్కొండ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23**

నిజామాబాద్ జిల్లా లోని భీంగల్ మండలం పరిధిలో ఉన్న కుప్కాల్ గ్రామం లో సీసీ రోడ్డుపై ఒక కుటుంబం అక్రమంగా బోరు వేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ధ్వంసం చేస్తూ బోరు త్రవ్వడం పై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల సమాచారం ప్రకారం, ఎటువంటి అనుమతులు తీసుకోకుండా భాజం బొర్రన్న అనే వ్యక్తి రాత్రి కాలంలో సీసీ రోడ్డును పగలగొట్టి బోరు వేయడం జరిగింది. దీంతో రోడ్డు దెబ్బతిని ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో రోడ్డు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా బోరు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన సదుపాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిదని వారు పేర్కొన్నారు.అధికారులు విచారణ చేపట్టి నిజానిజాలు తేల్చి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.



# పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం

బాధ్యతలు స్వీకరిస్తున్నట్టు తొలి సంతకం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున రావాల్సిన నిధులు కామారెడ్డి మున్సిపాలిటీ కోసం వచ్చేలా కృషి చేస్తామని తద్వారా భవిష్యత్తులో కామరెడ్డి ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు. చైర్మన్ ఉమారాణి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా అందరి కౌన్సిలర్లతో కలిసి కామరెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ శెట్కార్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్రెడ్డి,కాంగ్రెస్ మరియు బారాస కౌన్సిలర్లు,డీఈ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చర్చకు సిద్ధం

కామారెడ్డి లో ఎమ్మెల్యే కు తెలియకుండా అన్ని పనులు ఇన్చార్జి మంత్రుల వచ్చి ఇనగ్రేషన్లు చేస్తున్నారని, ఎమ్మెల్యేకు కనీసం ప్రోటోకాల్ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సీఎం, సీఎంపై గెలుపొంది జాయింట్ కిల్లర్ గా పేరు తెచ్చుకున్న రమణారెడ్డిని ప్రభుత్వం కనీస గౌరవం ఇవ్వడం లేదని అన్నారు, ఇక్కడ తొమ్మిది సార్లు ఎన్నికల పోటీ చేసి రెండుసార్లు రెండుసార్లు మాత్రమే గెలిచిన షబ్బీర్ అలీకార్యాలయం పై దాడి చేయించడం మంచి పద్ధతి కాదు అని, ఎమ్మెల్యే సవాలు చేస్తే అధికార పార్టీలో ఉన్న నాయకులు వచ్చి ఎందుకు రుజువు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని తెలియజేశారు, గత ప్రభుత్వం కూడా మేము 30 సంవత్సరాలు అధికారంలో ఉంటామని ఇప్పుడు ఏమైందో కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని జోస్యం చెప్పారు, ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలి, లేదంటే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో నిజామాబాద్

# పోలీసులకు కీర్తి

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 23 (ప్రజా జ్యోతి)**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మరియు సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్లో ఫిబ్రవరి 16 నుండి 21 వరకు నిర్వహించిన 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ – 2026లో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్కు చెందిన సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో మెడల్స్ సాధించారు.

విభిన్న క్రీడా విభాగాల్లో పోటీపడిన నిజామాబాద్ కమిషనరేట్ సిబ్బంది మొత్తం 4 గోల్డ్, 7 సిల్వర్, 9 బ్రోంజ్ మెడల్స్ కైవసం చేసుకుని జిల్లా పోలీస్ శాఖకు కీర్తి తెచ్చారు.

మెడల్స్ సాధించిన సిబ్బందిని సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధుల నిర్వహణలోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ చాటడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (ఏఆర్) శ్రీ రామచంద్రరావు తదితర అధికారులు, మెడల్స్ సాధించిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగుతూ మరిన్ని విజయాలు సాధించాలని అధికారులు సూచించారు

# అభివృద్ధికై ఎల్లవేళలా కృషి

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23**

బీబీపేట మండలం లో గల మల్కాపూర్ గ్రామంలో సోమవారం రోజున నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ రామగళ్ళ నాగరాజు అధ్యక్షతన మొదటి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు గ్రామసభను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశాడు. ఈ సమావేశంలో గ్రామస్తులు తమ సమస్యలను ప్రస్తావించగా వాటిపై చర్చించి తీర్మానాలు చేశారు. ప్రతివాడు మౌలిక సదుపాయాలు కల్పించడం, మురుగు కాలువలను నిర్మించడం, రాబోయే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసరా వికలాంగుల పింఛన్లు తదితర పథకాల ద్వారా చేసి అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తాము ఎన్నికైన వెంటనే గ్రామంలో గల విద్యుత్ మరమ్మతులు తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చేశామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో అర్హులైన నిజమైన నిరుపేద వారినీ గుర్తించి ఇస్తామని స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, ఉప సర్పంచ్ లక్ష్మి



మరియు వివిధ వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ చట్టంపై వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి):**

గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని నాగిరెడ్డిపేట్ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన 13 జీపీల వార్డు సభ్యులకు 5 రోజుల శిక్షణ కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎంపీడీఓ మాట్లాడుతూ వార్డుమెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక మైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్క రించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పిస్తు న్నామని చెప్పారు. వార్డు సభ్యులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చే సుకోవాలని కోరారు.మిగతా వార్డు సభ్యులకు 02-03-26 నుండి



07-03-26 వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో ప్రజా సమస్యలపై విస్తృత చర్చ

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23**

బీబీపేట మండలం లో గల మందాపూర్ గ్రామంలో సోమవారం రోజున సర్పంచ్ హరీష్ యాదవ్ అధ్యక్షతన మొదటి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హరీష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి తాను బాధ్యతగా ఉంటానని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యకైనా పరిష్కారం చూసి గ్రామ అభివృద్ధి పనులను పార దర్శకంగా చేపడతానని హామీ ఇచ్చారు. ఆసరా వికలాంగుల పింఛన్లు తదితర పథకాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ సమస్య లకు వెంటనే పరిష్కారం చూపుతామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లో అర్హులైన నిజమైన నిరుపేద వారిని గుర్తించి ఇస్తామని స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ హరీష్ యాదవ్, ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి, వివిధ వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి సి డబ్ల్యూ ఎస్ ఎన్ క్రీడల్లో కామారెడ్డి విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ అభినందనలు

**గాంధారి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలో తొలిసారి నిర్వహించిన రాష్ట్ర స్థాయి సి డబ్ల్యూ ఎస్ ఎన్ క్రీడా పోటీల్లో కామారెడ్డి జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు సాధించారు. ఈ నెల 17న దోమలగూడలోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ లో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సి డబ్ల్యూ ఎస్ ఎన్ గేమ్స్ ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ పోటీల్లో కామారెడ్డి జిల్లా నుంచి పాల్గొన్న విద్యార్థులు విశిష్ట ప్రదర్శన కనబరిచి పలు విభాగాల్లో బహుమతులు గెలుచుకున్నారు. విజేతలను సోమవారం (ఫిబ్రవరి 23) కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగావన్ అభినందించారు.కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేక శ్రద్ధ, పట్టుదలతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, డిప్యూటీ స్పోర్ట్స్ ఆఫీసర్ రంగ వెంకటేశ్వర గౌడ్, జిల్లా సమన్వయకర్తలు, ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య,శ్రీనివాస్ సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల సాధన పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**రాజంపేట ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు రాజంపేట మండలంలోని 10 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఆర్గొండ, బస్వన్నపల్లి, అన్నారం, కొండాపూర్, గుండారం గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సల్మాన్, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ఎర్ర విక్రాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల రవి, మండల జనరల్ సెక్రటరీ బాలరాజ్, సీనియర్ నాయకులు శ్రీధర్, బాలరాజ్, శివయ్య, స్వామి, యాదవ్, గ్రామాల అధ్యక్షులు చౌదరి రాజు, ఏనుగుల సాయిలు, శశికాంత్ రెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్జపల్లి తాండ అభివృద్ధికి కృషి చేస్తాను

**– ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**



సదాశివనగర్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)

గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. సోమవారం సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండా గ్రామ పంచాయతిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ తండాలకు నూతనంగా పంచాయతీ భవనాలు ఏర్పాటు చేస్తానని, వజ్జేపల్లి తండాలో నీటి సమస్య, పంచాయతీ భవన నిర్మాణం, రోడ్డు పనులకు పరిష్కారం చేయాలనీ సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ పాలక వర్గం ఎమ్మెల్యేను వినతిపత్రం అందించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తాండ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23**

బీబీపేట మండల కేంద్రంలో జరిగే ఉపాధి హామీ పనులను బీబీపేట సర్పంచ్ ఏదుల సాత్విక సాయి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సాత్విక మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం 100 రోజులైనా ఉపాధి హామీ పనులకు వెళ్లాలని సూచించారు. అక్కడ పనిచేసే కూలీలకు సౌకర్యాలు ఎలా సమకూరుస్తున్నారని అక్కడ పనిచేసే కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఏదుల సాత్విక సాయి, గ్రామ సెక్రెటరీ రమేష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ గాడి ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని రంజింపజేసిన కామారెడ్డి దివ్యాంగ విద్యార్థుల ప్రతిభ

## 12 ట్రోఫీలు, బంగారు పతకాలు కైవసం
## కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా సత్కారం

కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి

"వైకల్యం శరీరానికి కానీ... మనసుకు కాదు" అనే స్ఫూర్తిదాయక సందేశాన్ని కార్యరూపంలో చూపిస్తూ కామారెడ్డి జిల్లా దివ్యాంగ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఘన విజయాన్ని సాధించారు. ఈనెల 17న హైదరాబాద్ నగరంలోని దోమలగూడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో కామారెడ్డి జిల్లా నుండి 30 మంది విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. వీరిలో 12 మంది విద్యార్థులు ట్రోఫీలు, బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు గెలుచుకుని జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.పోటీల్లో అథ్లెటిక్స్, షాట్‌పుట్, లాంగ్ జంప్, రన్నింగ్ ఈవెంట్స్ తదితర విభాగాల్లో విద్యార్థులు తమ సామర్థ్యాన్ని చాటారు. శారీరక వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసం, పట్టుదల, కృషి ఉంటే అసాధ్యం ఏదీ లేదని వారు నిరూపించారు. ప్రతి ఈవెంట్‌లోనూ పోటీ భావనతోముందుకు సాగి విజేతలుగా నిలవడం విశేషం.

జేతలకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా ట్రోఫీలు, బంగారు పతకాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "దివ్యాంగులు పరిమితులు కాదు, ప్రత్యేక ప్రతిభ కలిగిన వారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా అగ్రస్థానానికి చేరుకోవచ్చు" అని అన్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించి వారి భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకుని మరింత కృషి చేయాలని ప్రోత్సహించారు.





ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, సీఎంఓలు, ప్రత్యేక ఉపాధ్యాయుల బృందం, క్రీడా శిక్షకులు, తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయానికి గురువుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం, జిల్లా అధికారుల ప్రోత్సాహం కీలకమని పేర్కొన్నారు.

కామారెడ్డి జిల్లా దివ్యాంగ విద్యార్థుల ఈ విజయగాథ ఇతరులకు ఆదర్శంగా నిలిచింది. జిల్లా స్థాయిలో ప్రారంభమైన ఈ స్ఫూర్తి రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఈ విజయంతో జిల్లా క్రీడా రంగానికి కొత్త ఉత్సాహం లభించిందని అధికారులు తెలిపారు.

# సవాల్ చేసి తోకముడిచిన ఎమ్మెల్యే

## ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరన్ సందీప్

**కామారెడ్డి టౌన్ ప్రజా జోతి ఫిబ్రవరి 23**

సవాల్ చేసి తోక ముడిచిన ఎమ్మెల్యే అని ఐరన్ సందీప్ అన్నారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూఆధారాలతో రండి.. కలెక్టర్ ముందే తేల్చుకుందాం.. అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా అంటూ ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, తీరా సమయం వచ్చేసరికి చర్చకు భయపడి పారిపోయారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.మేము ఆధారాలతో కలెక్టర్ వద్దకు వెళ్తే, ఆయన ఆశ్చర్యపోయారు. ఎమ్మెల్యే చర్చ కోసం తన వద్ద ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోలేదని, కేవలం ఒక వినతిపత్రం ఇచ్చి వెళ్ళిపోయారని కలెక్టర్ స్పష్టం చేశారుఅని తెలిపారు.?ఆర్టీఐ (=×) వెనుక 40 రోజుల స్కెచ్!?ఎమ్మెల్యే తెలివిగా ఆర్టీఐ అప్లికేషన్ అస్త్రంగా వాడుకుంటున్నారని సందీప్ మండిపడ్డారు?ఎమ్మెల్యే అవినీతి చిట్టా తమ వద్ద సిద్ధంగా ఉందని, ఆయన రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని సందీప్ హెచ్చరించారు.విద్యార్థి సంఘాలు, మేధావులు, కుల సంఘాలను ఏకం చేసి భారీ స్థాయిలో జేఏసీ (జీూజ)ని ఏర్పాటు చేస్తాం.?మాట తప్పిన



ఎమ్మెల్యేకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ఆయన పతనం మొదలైందని వ్యాఖ్యానించారు.వినతిపత్రాల పేరుతో కాలయాపన చేస్తూ, సవాల్ చేసి పారిపోవడం రమణారెడ్డి నైజమని, త్వరలోనే ఆయన అవినీతి బండారాన్ని ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతామని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేశాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.

# కామారెడ్డి మండలంలో ఉపాధ్యాయుల నిరసన

## -జీవో నం.25 తక్షణ సవరణ కోరుతూ దేవునిపల్లి కాంప్లెక్స్‌లో ఆందోళ
## -ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని డిమాండ్

**కామారెడ్డి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి కాంప్లెక్స్‌లో ఈరోజు మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు జీవో నంబర్ 25ను తక్షణమే సవరించాలని డిమాండ్ చేస్తూ ఘనంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో చేపట్టిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని తమ గళాన్ని వినిపించారు.ప్రస్తుత జీవో 25 అమలుతో ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా పెరిగిందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే ఉపాధ్యాయుడు రెండు లేదా మూడు తరగతులకు బోధించాల్సి వస్తోందని, దీంతో విద్యార్థులకు సమగ్ర బోధన అందించడం కష్టసాధ్యమవుతోందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని వారు పేర్కొన్నారు.

ప్రాథమిక విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని, అలాంటి కీలక దశలో సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రతి తరగతికి ప్రత్యేకంగా ఒక ఉపాధ్యాయుని నియమిస్తేనే బోధనలో నాణ్యత పెరుగుతుందని, విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడతాయని వివరించారు.ఉపాధ్యాయులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ "ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు కావాలి", "జీవో 25 సవరణ చేయాలి" అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీలను భర్తీ చేసి జీవోలో అవసరమైన మార్పులు చేయాలని కోరారు.

తమ డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు దశలవారీ ఆందోళనలు కొనసాగిస్తామని ఉపాధ్యాయులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.



# మండల సమాఖ్య సమావేశం విజయవంతం

## - బ్యాంకు లింకేజీ 100% పూర్తి చేయాలని ఏపీఎం సూచన



**గాంధారి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల సమాఖ్య సమావేశం సోమవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, కార్యదర్శి అంబలక్ష్మి, కోశాధికారి కవితల అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించరు .ఈ సమావేశానికి ఏపీఎం ప్రసన్నకుమార్ హాజరై సమాఖ్య కార్యకలాపాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి మార్గదర్శక సూచనలు చేశారు. మండల సమాఖ్య పరిధిలోని అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, సీసీలు, మండల సమాఖ్య అకౌంటెంట్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీఎం ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, బ్యాంకు లింకేజీ మరియు శ్రీనిధి రుణాలకు సంబంధించిన యూనివర్సల్ లింకేజీని 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఎన్‌పీఏ తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రతి గ్రామ సంఘం రుణాల వసూళ్లపై బాధ్యతగా దృష్టి సారించాలని సూచిస్తూ, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణ అత్యవసరమని తెలిపారు. మండల సమాఖ్య అభివృద్ధి కోసం అందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశంలో ఏకాభిప్రాయంతో తీర్మానం చేశారు.

# గాంధారిలో మల్లికార్జున స్వామి 3వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మదన్ మోహన్



**గాంధారి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నడుమ శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామివారి 3వ వార్షికోత్సవ మహోత్సవాలు సోమవారం రోజు ఘనంగా నిర్వహించరు . ఈ పవిత్ర వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చరణల మధ్య స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించి, ప్రజల సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంప్రదాయ బుర్రకథ కార్యక్రమాన్ని వీక్షించి కళాకారులను అభినందించారు. భక్తుల సమక్షంలో జరిగిన ఈ ఉత్సవం భక్తి భావనతో నిండి గాంధారిలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్, తహసీల్దార్ రేణుక చౌహన్, ఎస్.ఐ ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే







**బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**

45 లక్షల రూపాయలతో కోటయ్య క్యాంప్ గ్రామ సంస్కార్ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణం కొరకు భూమి పూజ చేసారు

33 లక్షల రూపాయలతో కోటయ్య క్యాంప్ గ్రామం బాలికల హాస్టల్ లో అదనపు గదుల నిర్మాణం కు భూమి పూజ 50 లక్షల రూపాయలతో కోటయ్య క్యాంప్ గ్రామం తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల గదులకు కరెంట్ వైరింగ్ మరమత్తు పనులు మరియు 4 అదనపు గదుల నిర్మాణం కొరకు భూమి పూజ 21 లక్షల రూపాయలతో కోటయ్య క్యాంప్ గ్రామం తెలంగాణ మోడల్ స్కూల్ ఌ జూనియర్ కళాశాల నుండి =ఌదీ రహదారి వరకు జజ రోడ్డు నిర్మాణ పనుల కొరకు భూమి పూజ 10 లక్షల రూపాయలతో ాచీ పురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైనింగ్ హాల్ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు 12 లక్షల రూపాయలతో ాచీ పురం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణం కొరకు భూమి పూజ చేసారు కార్యక్రమాలలో వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్





**గాంధారి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించరు . ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జయంతి సందర్భంగా సేవాలాల్ చౌరస్తా నుంచి మారుతీ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని గిరిజన సోదరులకు అభివాదం తెలిపారు. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజన సమాజానికి ఆదర్శప్రాయమైన మహనీయుడని కొనియాడారు. చిన్ననాటి నుంచే సేవాభావంతో ప్రజల మేలు కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తిత్వమని పేర్కొన్నారు. లంబాడీ సమాజానికి సేవాలాల్ చూపిన మార్గం స్ఫూర్తిదాయకమై, యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎస్. ఐ ఆంజనేయులు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కారోబారులు, మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తి ఉత్సాహాల నడుమ జయంతి వేడుకలు నిర్వహించరు .

## పారదర్శకమైన పాలనకు గ్రామసభ కీలకం

- మౌలిక సదుపాయాల్లో అగ్రగామిగా రామేశ్వర్ పల్లి
- ప్రగతి పథంలో సర్వాంగ సుందరంగా గ్రామ అభివృద్ధి
- స్మార్ట్ విలేజ్ గ్రామ ముఖచిత్రం
- గ్రామ అభివృద్ధే, దేశాభివృద్ధి



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 23 భిక్కనూరు (ప్రజాజ్యోతి)**

అనతి కాలంలోనే అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతూ భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామం అభివృద్ధిలో ముందంజలో ఉంది. నూతన పాలకవర్గం ఎన్నికైన నాటినుండి మొట్టమొదటిసారిగా గ్రామ సభను సోమవారం నిర్వహించారు. సర్పంచ్ చేపూరి రాణీ రాజుల అధ్యక్షతన గ్రామంలోని అన్ని వార్డులపై సమీక్ష, సమావేశాన్ని నిర్వహించి,అవసరమున్న చోట వీధి దీపాలు ఏర్పాటు చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య పరిష్కరించారు. అన్ని వార్డుల్లో మురుగు కాలువలను పరిశుభ్రం చేశారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసే దిశగా అన్ని రకాలుగా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామం వ్యవసాయంతో పాటు, అన్ని రంగాల్లో పట్టు సాధించి, రాజకీయాల్లో యువత చైతన్యవంతంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తుందన్నారు. పార్టీలకతీతంగా పనిచేయడం ఈ గ్రామం యొక్క ప్రత్యేకత అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, గ్రామ కార్యదర్శి శ్యాం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ జిల్లా చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత రెడ్డి, మాజీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి వెంట చెట్లను తనిఖీ చేసిన జిల్లా అటవీ అధికారి

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి):**

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అటవీ ప్రాంతంలో నరికివేత కోసం గుర్తించిన చెట్లను సోమవారం కామారెడ్డి జిల్లా అటవీ అధికారి నిఖిత సందర్శించి తనిఖీ చేశారు.రహదారి విస్తరణలో భాగంగా బంజారా గ్రామం నుండి తాండూర్ గెట్ వరకు ఉన్న అటవీ ప్రాంతంలో నరికివేతకు గుర్తించిన చెట్లను తనిఖీ చేశారు.మండలంలో గల అటవీ భూమిలో అటవీ సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే మండలంలోని తాండూర్ సమీపంలో అటవీ నాటిన మొక్కల నిర్వహణ సక్రమంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఆమె వెంట డిఎఫ్ వో రామకృష్ణ,నాగిరెడ్డిపేట అటవీ రేంజ్ అధికారి వాసుదేవ్ రావు, డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్ ఉన్నారు.



## క్యాసంపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సంరక్షణకు కఠిన చర్యలు

**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం పరిధిలోని క్యాసంపల్లి గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి వృథాను పూర్తిగా అరికట్టేందుకు గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్కను సంరక్షించాలనే లక్ష్యంతో గ్రామంలో సమగ్ర చర్యలు చేపట్టడం జరిగింది.

గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో నల్లలు తెరిచి ఉంచడం, పైపుల లీకేజీలు వంటి కారణాల వల్ల నీరు వృథా అవుతున్న పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బందితో మరియు వార్డ్ మెంబర్స్ బాలరాజు సమావేశం ఏర్పాటు చేసి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా:ఇంటింటికీ నల్లాలకు ప్రత్యేక ఆనఫ్ బటన్‌లు అమర్చడం జరిగింది. మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్లకు కూడా ఆనఫ్ వాల్వులు ఏర్పాటు చేయించారు.నిర్దిష్ట సమయాల్లో మాత్రమే నీటి సరఫరా జరిగేలా షెడ్యూల్ అమలు చేశారు.పైపుల లీకేజీలు గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టారు.



గ్రామంలో నీటి వృథా పూర్తిగా నివారించేందుకు ప్రతి వీధిలో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. నీటిని నిర్లక్ష్యంగా వృథా చేస్తే జరిమానాలు విధించేలా కూడా గ్రామ పంచాయతీ హెచ్చరికలు జారీ చేసింది.

ఈ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ,

“ఎండాకాలం సమీపిస్తున్న వేళ నీటి సంరక్షణ అత్యంత అవసరం. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న శుద్ధమైన తాగునీటిని వృథా కాకుండా కాపాడుకోవడం ప్రతి గ్రామస్థుడి బాధ్యత. నీటి విలువను గుర్తించి సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు.

గ్రామ ప్రజలు సర్పంచ్ తీసుకున్న ఈ ముందస్తు చర్యలను అభినందిస్తూ, నీటి వృథా నివారణలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్యాసంపల్లి గ్రామంలో చేపట్టిన ఈ సమగ్ర నీటి సంరక్షణ కార్యక్రమం కామారెడ్డి మండలంలో ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.



# అన్నారం రైతు వేదికలో ల్యాండ్ సర్వే వాలంటీర్లకు విస్తృత శిక్షణ

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

ల్యాండ్ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయుటకు గ్రామాల వాలంటీర్లకు విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భూ రికార్డుల సరిదిద్దడం, సరిహద్దుల ఖచ్చితత్వం, రైతులకు పారదర్శక సేవలందించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి అన్నారం. ఏ ఈ ఓ.సూర్య ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై వాలంటీర్లకు భూ సర్వే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక పద్ధతులతో భూముల కొలతలు తీసే విధానం, సర్వే సమయంలో పాటించాల్సిన నియమాలు, డిజిటల్ రికార్డుల నమోదు విధానం, రైతులతో సమన్వయం, భూ వివాదాల పరిష్కార మార్గాలు వంటి అంశాలపై విశదీకరించారు.
అధికారులు మాట్లాడుతూ, గ్రామాల్లో భూ సర్వే కార్యక్రమం సక్రమంగా అమలైతే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, భూ వివాదాలు తగ్గి ప్రతి రైతుకు తన భూమిపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని సమయపాలనతో పూర్తి చేయాలని వాలంటీర్లకు సూచించారు.అన్నారం. మద్దికుంట.క్లస్టర్ పరిధిలోని గ్రామాల నుంచి వాలంటీర్లు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు. ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా బాధ్యతలు కేటాయించి, సర్వే పనులు ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించాలని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ, తమకు అందిన శిక్షణ ద్వారా గ్రామాల్లో భూ సర్వే పనులను కచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధికి భూ సర్వే ముఖ్యమని, రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు.
ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో భూ పరిపాలన మరింత బలోపేతం కావడంతో పాటు రైతులకు న్యాయం జరిగే దిశగా కీలక ముందడుగు పడిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ప్రజల రక్షనే పోలీసుల ద్యేయం

ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అరివే అలైవే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నరు రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం దృష్ట్యా ప్రజల్లో బాధ్యతాయుతమైన వాహన నడకపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడింది ఈరోజు తేదీ 23న ధర్పల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఆరివ్ ఆలివ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ధర్పల్లి సిఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారరోడ్డుపై ఎల్లప్పుడూ ఎడమవైపున ప్రయాణించాలివెనుక నుంచి వచ్చే వాహనాలకు కుడివైపు నుంచి దారి ఇవ్వాలివాహనాన్ని ఓవర్టేక్ చేయాలంటే కుడివైపు నుంచి మాత్రమే క్రాస్ చేయాలిటూ-వీలర్‌పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి; వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్




ధరించాలికారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలిమద్యం సేవించి వాహనం నడపరాదుఈ కార్యక్రమం ఒక అవగాహన కార్యక్రమమే కాకుండా, ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండాలనే సంకల్పానికి ప్రతీకరోడ్డు మీద ఒక చిన్న తప్పు -- జీవితాంతం బాధకు కారణం అవుతుందిఅన్న నిజాన్ని ప్రజల్లో నాటడమే ఈ కార్యక్రమం యొక్క తుదిలక్ష్యం. అని సి ఐ బిక్షపతి అన్నారు

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం ముగింపు





**మోర్తాడ్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శీతాకాల శిబిరం సోమవారం ముగింపు సమావేశం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామోర్తాడ్ మండల అభివృద్ధి అధికారిణి తిరుమల మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సమాజ సేవలో మమేకం కావాలని ఆకాంక్షించారు. ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ దిగ్విజయంగా నిర్వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మర్రిపల్లి భూపతిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మోర్తాడ్ కళాశాల కార్పొరేట్ కళాశాలకు దీటుగా సేవలందిస్తుందని అందరూ కళాశాలలో జాయిన్ అవ్వాలని కోరారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామాన్ని ఎంచుకొని అభివృద్ధి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. వాలంటీర్సుకు ముఖ్య అతిథులు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మరిపల్లి భూపతి మాట్లాడుతూ ఈ ఏడు రోజుల కార్యక్రమంలో చేసిన సేవలను గ్రామస్తులు సంవత్సరం పాటు గుర్తుంచుకొని అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అదేవిధంగా విద్యార్థులు తమ నిత్యజీవితంలోసమాజ సేవనుఉన్నత విలువలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తుపాకుల సదానంద గౌడ్ పంచాయతీ సెక్రెటరీ మహిపాల్ హెల్త్ అధికారిని శ్రీలేఖ కారోబార్ గ్రామ యువకులు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ లోని ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐ.ఎన్.టీ.యూ.సి

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 23

ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రధానిగా ఆరోగ్య కేంద్రంలో ఐ ఎన్ టి యు సి 3194 జిల్లా అధ్యక్షులు నటరాజన్ గారు ఈ నెల 28వ తేదీ పదవి విరమణ చేస్తుండడంతో వారిని ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. వైద్య ఉద్యోగ సంఘం లో గత 26 సంవత్సరాలుగా అధ్యక్షులుగా కొనసాగారు. వీరిని స్థానిక వైద్యాధికారిణి డా. క్రిస్టినా ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు వై. శంకర్, గోవర్ధన్, ఆరోగ్య పర్యవేక్షకులు రాజేందర్ దేవపాలం, అక్బర్ అలీ ఆరోగ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.



## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన





**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 23,ప్రజా జ్యోత**

కమ్మర్ పల్లిప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని తిమ్మాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఆరోగ్య విద్యా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలు, యువత ఆరోగ్యంపై వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించబడింది. అలాగే ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించబడింది.కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు రక్తపోటు (బీపీ) పరీక్షలు నిర్వహించబడాయి.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ లేఖ, హెల్త్ సూపర్వైజర్ మారుతి , వైస్ ప్రిన్సిపాల్ భూపతి , ఏఎన్ఎంలు గోదావరి, అనిత పాల్గొన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అధికారులు సూచించారు.ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

## తిరుమన్ పల్లి గ్రామంలో మూడు మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి.23**

ఇందల్వాయి మండల పరిధిలోని తిరుమనపల్లి గ్రామంలో మూడు మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శుభ ఆరంభముగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చింతల కిషన్ ఉపసర్పంచ్ రవి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామంలో తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కరించాలని లక్ష్యంతో ఈ మినీ వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు సర్పంచ్ చింతల కిషన్ తెలిపారు గ్రామంలోని ప్రతి వాడుకు సమానంగా నిరంతరం త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి నీరు అందించడమే మా ప్రధాన లక్ష్యం గ్రామం లో ఎక్కడ నీటి కొరత లేకుండా చేస్తాం అని సర్పంచ్ కిషన్ పేర్కొన్నారు. ఉప సర్పంచ్ రవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేస్తామని రవి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ నరేందర్ గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# బంజారాల అభివృద్ధే మాధ్యేయం - రూరల్ ఎమ్మెల్యే

**ధర్పల్లి: ఫిబ్రవరి /23 (ప్రజా జ్యోతి)**
సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు రామారావు మహారాజ్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా మండలంలో గల ఎస్టీ బంజారా సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు ,ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారుఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు రామారావు మహారాజ్ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఎస్టీల అభివృద్ధి ధ్యేయంగా సేవలాల్ మహారాజ్ ఎంత కష్టపడ్డారో అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ నుంచి ఇప్పటి సి ఎం రేవంత్ రెడ్డి వరకు బంజారాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, చెలిమెల శ్రీనివాస్ సర్పంచ్, ఏ ఐ బీ ఎస్ ధర్పల్లి మండల అధ్యక్షుడు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాంత్యనాయక్,



మండలంలోని బంజారా సర్పంచులు, కారోబార్ లు తండా పెద్దలు పాల్గొన్నారు

# వ్యవసాయ రైతుల కోసం నూతన బోరు మోటర్ లిఫ్టింగ్ మిషన్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 23**
ఇందల్వాయి మండల వ్యవసాయ గృహాల కోసం సొంత బోరు మోటార్లను వేసుకున్న యజమానులకు సులువుగా అందుబాటులో ఉండడానికి కోసం నూతన పరికరం బోరు మోటర్ లిఫ్టింగ్ మిషన్ అనే పేరుతో పాడైపోయిన బోర్ మోటర్ నీ బయటికి తీయాలి అంటే ఈ రోజుల్లో చాలా కష్టంతో కూడుకున్న పని దీన్ని దృష్టిలో పెట్టుకొని అయ్యప్ప మోటార్ వైన్డింగ్ ప్రొఫెసర్ కేశం ఆలోచించి యంత్రం ద్వారా బోరుని బయటికి తీయడం చాలా సులువు తో కూడుకున్న లిఫ్టింగ్ మిషన్ను ఇందల్వాయి మండల కేంద్రంలో నీ తీర్మాన్ పల్లి గ్రామంలో అయ్యప్ప ఇంజనీరింగ్ బోర్ మోటార్ వైన్డింగ్ తో పాటు బోర్లు రిపేరు చేయడానికి కోసం ఇంట్లో వ్యవసాయ పొలాల్లో ఉన్న బోర్లను బయటకు తీయడానికి నూతన పరికరంతో ప్రారంభించిన కె శ్యామ్ కొత్త ఆలోచనతో మండల వ్యవసాయ రైతుల కోసం అందుబాటులో ఉండే యంత్రాన్ని సోమవారం ఉదయశీ తీర్మాన్ పల్లి గ్రామంలో నీ ఎస్సీ కాలనీలో మొదటిసారిగా లిఫ్టింగ్ మిషన్ పనితీరుని ప్రజల ముందు ప్రవేశపెట్టారు పనితీరు చూసి సొంత గృహాలకు వ్యవసాయ పొలాలకు చాలా సులువుగా ఉండే విధంగా ఈ





మిషన్ సహాయపడుతుందని రైతులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పాటు కారోబార్ పి నరేందర్ పి నరసయ్య ఎస్సీ కాలనీ వార్డు మెంబర్ ఎర్రోళ్ల లింగమని కుమ్మరి నాగరాజు కుమ్మరి నరేష్ కుమ్మరి లక్ష్మణ్ అన్నారం శ్రీనివాస్ వివిధ గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గడ్కోలులో రూ.2 లక్షలతో త్రాగునీటి పైప్‌లైన్ పనుల ప్రారంభం

## గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం -- సర్పంచ్ సంద్ర లతా శంకర్

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 23 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని గడ్కోలు గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ ముందడుగు వేసింది. గ్రామపంచాయతీ సాధారణ నిధులైన రూ.2 లక్షలతో చేపట్టిన త్రాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ సంద్ర లతా శంకర్, ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.గ్రామంలోని పలు వార్డుల్లో త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. పైప్‌లైన్ పూర్తయిన అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి సమృద్ధిగా త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు.ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను



విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గడ్కోలు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తలారి హేమంత్, అరిగెల సావిత్రి, గుద్దేటి లక్ష్మి, మేకల సంధ్య, సుమన్, వెల్మ భానుచందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సిరికొండ రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోచంపాడు ఎక్స్ రోడ్ (ఎన్ హెచ్ -44) హైవే వద్ద రోడ్డు భద్రత అవగాహన

**మెండోరా: ఫిబ్రవరి/ 23 (ప్రజా జ్యోతి):**
మెండోరా మండల కేంద్రంలోని పోచంపాడు ఎక్స్ రోడ్ వద్ద ఎన్ హెచ్ 44 పై రోడ్డు భద్రతకు సంబంధించి "అరైవ్ అలైవ్ " కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెండోరా ఎస్సై సుహాసిని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. రహదారిపై కుడి వైపునుండే ఓవర్టేక్ చేయాలని, అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు.ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని, సురక్షిత ప్రయాణం అందరి లక్ష్యంగా ఉండాలని ఎస్సై సుహాసిని కోరారు. కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.



## సాటాపూర్ లో పారిశుధ్య పనులు



**రెంజల్, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో సోమవారం రోజున గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే దిశగా పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ సుహాసినినితిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి మెహబూబ్ అలీ పర్యవేక్షణలో గ్రామంలోని మురికి కాలువలను పూర్తిగా శుభ్రం చేయించారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించి వాటిపై విస్తారించిన పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసినినితిన్ మాట్లాడుతూ గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే గ్రామ ప్రజల ఆరోగ్యం కాపాడతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్ల పైన వేయకుండా గ్రామపంచాయతీ సూచనలను పాటిస్తూ గ్రామపంచాయతీ ట్రాక్టర్ గల్లీలో వచ్చినప్పుడు ట్రాక్టర్లో వేయాలని పేర్కొన్నారు. పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండలధ్యక్షుడు నితిన్,వార్డ్ మెంబర్లు దెబ్బడ రాజు, గంగాధర్,అనిల్, గిరి, రాజశేఖర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గేమ్స్ లో పాల్గొని విజయం సాధించిన నరేందర్ ను అభినందించిన సిపి





**ధర్పల్లి: ఫిబ్రవరి/ 23 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నరేందర్ ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర నాలుగోవ పోలీసు గేమ్స్, స్పోర్ట్స్ మీట్ లో ధర్పల్లి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న బి.నరేంధర్ పి.సి బ్రోంజ్ మెడల్స్ సాధించినందుకుసి పి సాయి చైతన్య అభినందించారు గేమ్స్ లొ పాల్గొని, రెస్లింగ్ గ్రీక్ రోమన్ 77 కేజీల విభాగంలో బ్రోంజ్ మెడల్, జిమ్నాస్టిక్స్ లో రెండు బ్రోంజ్ మెడల్స్ సాదించినందుకు పి.సాయి చైతన్య సి.పి, బి.ప్రకాశ్ ఏసిపి,బి. బిక్షపతి, సి.ఐ ధర్పల్లి అభినందించారు

## రామారావు మహారాజ్ ఐదో వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారి

**దర్పల్లి: ఫిబ్రవరి /23 (ప్రజా జ్యోతి)**
ధర్పల్లి మండల కేంద్రంలో గల బంజారాల ఆరాధ్య దైవమైన రామారావు మహారాజ్ 5వ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఇ సందర్భంగా హిందూరు జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మండల ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తల తో కలిసి రామారావు మహారాజు విగ్రహానికి పూల మాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి జయంతి లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి దర్పల్లి మండల అధ్యక్షుడు జిర్రా మహిపాల్ యాదవ్



# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి

### -ఫిర్యాదుదారుల సమస్యలకు చట్టబద్ధ పరిష్కారం
### - కమిషనర్ పి. సాయి చైతన్య



నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 23 (ప్రజా జ్యోతి)
నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి. సాయి చైతన్య, ఐపీఎస్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి వారి సమస్యలను ఆత్మీయంగా విన్నారు.

ప్రజావాణి సందర్భంగా అందిన ఫిర్యాదులపై తక్షణ స్పందనగా సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల స్థితిగతులను తెలుసుకుని, చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఓ వికలాంగుడి వద్దకు స్వయంగా వెల్లి అతని సమస్యను తెలుసుకోవడం కమిషనర్ మానవత్వాన్ని ప్రతిబింబించింది. ప్రజలు నిర్భయంగా, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.

పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రతి సమస్యకు చట్టబద్ధ పరిష్కారం అందించడమే లక్ష్యమని కమిషనర్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల ఫిర్యాదులను నేరుగా స్వీకరించి వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ముందర చెత్త కుప్ప

### సర్పంచ్ నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



**ఇందల్వాయి: ఫిబ్రవరి, 23 (ప్రజా జ్యోతి)**
ఇందలవాయి మండల కేంద్రంలో సోమవారం అపరిశుభ్రత నెలకొంది. గంగారం తాండ గ్రామపంచాయతీకి చెందిన చెత్త ట్రాక్టర్ మురికి చెత్తను తరలిస్తూ వస్తుండగా, ట్రాక్టర్ నడపడానికి అర్హత లేని వ్యక్తికి అప్పగించి పంపినట్లు సమాచారం. ఆ వ్యక్తి చెత్తను మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయమైన ఎంపీడీవో కార్యాలయం ముందు విడిచిపెట్టడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపించింది.

ప్రభుత్వ కార్యాలయం ముందరే చెత్త పేరుకుపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన కొందరు గ్రామస్తులు వెంటనే గ్రామ సర్పంచ్‌కు సమాచారం ఇచ్చి చెత్తను తొలగించాలని విన్నవించినప్పటికీ స్పందన లేకపోయిందని ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రాతినిధ్య స్థానంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు సూచించారు.

మండల కేంద్రంలోని కీలక కార్యాలయం ముందర చెత్త కుప్ప ఉండడం పరిపాలనా ప్రతిష్ఠకు భంగం కలిగించేదని వారు అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని చెత్తను తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సమాధానం చెప్పాలి

### బాన్సువాడ నియోజకవర్గంలో ఇంకెన్నాళ్లు ఇలాంటి గొడవలు

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**
నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో మహిళా న్యాయవాదిపై జరిగిన దాడికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సమాధానం చెప్పాలని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెనుమర్తి దొరబాబు అన్నారు. ఇదే మండల కేంద్రం కు చెందిన ఓ యువతిపై కొంతమంది గత కొన్ని సంవత్సరాల కిందట దాడి చేసి హత్య చేసిన సంఘటన జరిగిందని మళ్లీ అదే కోవలో ఓ మహిళపై కొంతమంది దాడి చేయడం దారుణమని అన్నారు. గత రెండు రోజుల క్రితం బాన్సువాడ పట్టణ కేంద్రంలో సైతం ఓ మహిళపై జరిగిన అన్యాయంపై ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. ఒకే వర్గాన్ని టార్గెట్ చేసుకొని ఇంకొక వర్గం వారు ఏకంగా మహిళలపై దుర్భష పదజాలం తో పాటు దాడులు చేయడం విడ్డూరమని దీనికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సపోర్ట్ చేస్తున్నారని అన్నారు. వారి పోలీసు బలగాలతో ఒకే వర్గం కు చెందిన వారికి తప్పుడు కేసులు చేస్తూ జైలుకు పంపుతున్నారని అన్నారు. మరొక వర్గం వారు తప్పు చేసినా వారికి ఏమి చేయకుండా వదిలి పెడుతూ ఒకే వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా బాధితురాలు న్యాయవాది కళ్యాణి మాట్లాడుతూ మండల కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీలో కొంతమంది వచ్చి తనపై దుర్భష పదజాలతో దూషించడమే కాకుండా తన కుటుంబ సభ్యులపై దాడి చేయడం జరిగిందని అలాంటి వారిపై కేసులు బలంగా పెట్టి వెంటనే వారిని రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తనకు మద్దతుగా వచ్చిన వారిపై అక్రమ కేసులు పోలీసులు పెట్టడం సిగ్గుచేటని వెంటనే వాటిని కొట్టివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు న్యావధి కళ్యాణ్ కి న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఉన్నారు.



# రోగులను పరమర్శించిన మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 23**
ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన నరసయ్యను పరిమర్శించిన రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అనంతరం మనోరమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాగేష్ కుమార్ ని పరిమర్శించి అబ్బాయి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్. అనంతరం పవన్ న్యూరో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మంగ్య ను పరిమర్శించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్న రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజీ గోవర్ధన్. ఈయన వెంట మాజీ ఎంపీపీ రమేష్ నాయక్ గ్రామ సర్పంచ్ అరటి రఘు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

## కాంగ్రెస్ సర్కారు అరెస్టుల పైన ఉన్న దృష్టి కార్మికుల సమస్యలపై ఎందుకు లేదు?

### ఆశ వర్కర్ల అరెస్టులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఇందల్వాయి మండల ఆశా వర్కర్లు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 23**
ఇందల్వాయి మండల పరిధిలోని ఆశ వర్కర్లు చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్లడం లేదని స్పష్టముగా చెప్పిన తమను పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లు మాట్లాడుతూ మా సమస్యలను పట్టించుకునే వారు ఎవరు లేరు మా డిమాండ్లపై స్పందన లేకపోయినా మేము ఓర్పుతో ఉన్నాము కానీ ధర్నాకు వెళ్లడం లేదని చెప్పిన మమ్ములను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని అన్నారు మమ్ములను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కు ల ఉల్లంఘనంగా పేర్కొన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ఇలాంటి చీరలకు దిగడం సరైనది కాదని వారు హెచ్చరించారు ఆశ వర్కర్ల సంక్షేమపై ప్రభుత్వం దృష్టి సాధించాలని గౌరవప్రదంగా వివరించాలని వారు డిమాండ్ చేశారు. తమపై నమోదైన కేసులను వసరించుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని ఆశ వర్కర్లు కోరారు